# సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెని ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్

## తిరుపతి

**నుండి,**
ది చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.
ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్,
ప్రధాన కార్యాలయము,
డోర్. నెం. 19-13-65/A,
శ్రీనివాసపురం, తిరుపతి.

**కు,**
శ్రీ ఎ. పున్నారావు
చార్టెడ్ ఇంజనీరు
ఫ్లాట్ నెం.322,
శ్రీనీవాసం రిటైర్‌మెంట్ హోమ్
చినౌటుపల్లి -521101, గన్నవరం (వయా)
కృష్ణాజిల్లా

లేఖ.నెం.సి.జి.యమ్/ఆర్.ఎ.సి. & ఐ.పి.సి/ ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ /జియం/ఆర్.ఎ.సి / ఎఫ్.నెం. 3 /డి.నెం. 38 / 24, తేది. 17 -01-2024

ఆర్యా,

**విషయము :** 2024-2025 సంవత్సరమునకు ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ యొక్క ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలు - శ్రీ ఎ. పున్నారావు, కృష్ణాజిల్లా వారి సూచనలు మరియు అభ్యంతరముల గురించి.

**సూచిక :** శ్రీ ఎ. పున్నారావు, కృష్ణాజిల్లా వారి లేఖ తేది. 18-12-2023

*****

పై సూచికలో, ఆ॥సం॥ 2024-2025 నకు గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారి వద్ద ఎపిఎస్‌పిడిసిఎల్ ప్రతిపాదించిన ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలపై శ్రీ ఎ. పున్నారావు, కృష్ణాజిల్లా వారు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారికి పంపిన సూచనలు మరియు అభ్యంతరాలను పరిశీలించిన మీదట ఈ క్రింది విధముగా సమాధానములు డిస్కం పరిధిలో పొందుపరచడమైనది.

1) 2022-23లో కరెంటు దొంగతనాల వసూళ్ళు డిస్కంలో ఎంతో తెలియజేయగలరు?

జ) డిస్కం పరిధిలో ఆ॥సం॥ 2022-23లో కరెంటు దొంగతనాల వసూళ్ళు అయిన మొత్తం రూ॥ 528.11 లక్షలు.

2) 2023 ఏప్రిల్ నుండి 2023 డిసెంబరు వరకు కరెంటు దొంగతనాల వసూళ్ళు ఎంతో తెలియజేయగలరు?

జ) 2023 ఏప్రిల్ నుండి 2023 డిసెంబరు వరకు కరెంటు దొంగతనాల వసూళ్ళు రూ॥ 433.61 లక్షలు

3) ప్రస్తుతం డిస్కంలో ఎన్ని ఆక్వా చెరువులకు సర్వీసులు వున్నాయి? వాటి వినియోగము 2022-23లో ఎన్ని మిలియన్ యూనిట్లు? ఆక్వా చెరువుల వారు యూనిట్‌కు చెల్లించవలసినది రూ॥ 1.50, అవునా? కాదా? ప్రభుత్వం నుండి 2022-23 గాను ఎంత సబ్సిడీ రావలసి వుంది? డిస్కం ఎంత సబ్సిడీ పొందినది? సబ్సిడీ డిస్కంకు రాకపోతే గౌ॥ ఎపిఇఆర్‌సి వారికి తెలియజేసారా? ఎపిఇఆర్‌సి రియాక్ట్ ఏమిటి?

జ) డిస్కం పరిధిలో 31-03-2023 వరకు 13619 ఆక్వా సర్వీసులు కలవు. ఆ॥సం॥ 2022-23లో వాటి వినియోగము 626.36 ఎమ్.యు.లు. ఆక్వా చెరువుల వారు యూనిట్‌కు రూ॥ 1.50 చెల్లించుచున్నారు. ప్రభుత్వము నుండి 2022-23 నకు రూ॥ 80.90 కోట్లు సబ్సిడీ రావలసి ఉన్నది. ప్రభుత్వము నుండి రూ॥ 143.90 కోట్లు సబ్సిడీ మరియు పాత బకాయిల రూపములో అందినది.

4) ఎస్.సి /ఎస్.టి.లకు సరఫరా జరిగిన విద్యుత్తుకు 2022-23 గాను ప్రభుత్వం నుండి రావలసిన సబ్సిడీ మొత్తము ఎంత? ఎంత మొత్తం పొందుట జరిగింది? సబ్సిడీ పొందని విషయం గౌ॥ ఎపిఇఆర్‌సి వారికి తెలుపుట జరిగిందా? ఎపిఇఆర్‌సి వారు ప్రభుత్వంకు ఏమైనా జాబు వ్రాసారా? వ్రాసిన జాబు కాపీని మాకు పంపగలరు.

జ) ఎస్.సి /ఎస్.టి.లకు సరఫరా జరిగిన విద్యుత్తుకు 2022-23 గాను ప్రభుత్వం నుండి రావలసిన సబ్సిడీ మొత్తము రూ॥ 235.77 కోట్లుగా వున్నవి. ప్రభుత్వం నుండి బకాయిలతో కలిపి రూ॥ 354.07 కోట్లు సబ్సిడీగా రావడం జరిగినది.

ప్రభుత్వం నుండి రావలసిన సబ్సిడీ వివరాలను ప్రతి త్రైమాసికం ఎపిఇఆర్‌సి వారికి తెలపడం జరుగుచున్నది.

5) డిస్కంలో ఎన్ని వ్యవసాయ పంపులున్నాయి? వాటికి 2022-23లో జరిగిన విద్యుత్ సరఫరా ఎంత? విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం నుండి రావలసిన సబ్సిడీ ఎంత? ఎంత సబ్సిడీ డిస్కం పొందింది?

జ) డిస్కం పరిధిలో 31-03-2023 నాటికి 11,42,673 వ్యవసాయ సర్వీసులు కలవు. 2022-23 సం॥నకు వ్యవసాయ సర్వీసులకు అగు విద్యుత్ సరఫరా మొత్తము 6381.89 ఎమ్.యు. ఆ॥సం॥ 2022-23నకు ప్రభుత్వము నుండి రావలసిన సబ్సిడీ రూ॥ 4206.78 కోట్లు మరియు రాష్ట్ర ప్రభుత్వం నుండి బకాయిలతో కలిపి రూ॥ 4907.81లు సబ్సిడీ క్రింద రావడం జరిగినది.

6) ప్రభుత్వం నుండి రాని సబ్సిడీల మొత్తమెంత? రాని సబ్సిడీకి గాను, డిస్కం చెల్లిస్తున్న వడ్డీల మొత్తం ఎంత? గౌ॥ ఎపిఇఆర్‌సి వారు ప్రభుత్వంపై ప్రివైల్ అయ్యి డిస్కంకు సబ్సిడీలు ఇచ్చుటలో ఎంత వరకు సహాయము అందించినారు? లేదా ప్రభుత్వానికి వత్తాసు పలికినారా?

జ) డిస్కం పరిధిలో ఆ॥సం॥ 2022-23 ఆఖరు నాటికి ప్రభుత్వం నుండి రూ॥ 6403.39 కోట్లు సబ్సిడీ బకాయిల రూపంలో రావలసి వున్నది. గౌరవ కమీషన్ వారు డిస్కంకు రావలసిన సబ్సిడీ విషయంలో ఉత్తరమును పంపడం జరిగినది.

7) డిస్కం క్రిష్ణపట్నం పవర్ ప్లాంట్‌కు, ఎపిజెన్‌కోకు చెల్లించవలసిన బాకీ ఎంత?

జ) డిస్కం ఎపిజెన్‌కోకు చెల్లించవలసిన బాకీ రూ॥ 141.82 కోట్లు మరియు క్రిష్ణపట్నం పవర్ ప్లాంట్‌కు చెల్లించవలసిన బాకీ ఏమీ లేవు.

8) డిస్కం ప్రయివేటు థర్మల్ ప్లాంట్లకు చెల్లించవలసిన బాకీ ఎంత?

జ) డిస్కం ప్రయివేటు థర్మల్ ప్లాంట్లకు చెల్లించవలసిన బాకీ రూ॥ 501.9 కోట్లు

9) డిస్కం ప్రయివేటు విండ్ మరియు సోలార్ పవర్ వారికి చెల్లించవలసిన బాకీ ఎంత?

జ) డిస్కం ప్రయివేటు విండ్ వారికి చెల్లించవలసిన బాకీ రూ॥ 2541.93 కోట్లు మరియు సోలార్ పవర్ వారికి చెల్లించవలసిన బాకీ రూ॥ 557.59 కోట్లు

10) డిస్కం బయోమాస్ పవర్ ప్లాంట్లకు చెల్లించవలసిన బాకీ ఎంత?

జ) డిస్కం బయోమాస్ మరియు మిగతా కోజనరేషన్ ప్లాంట్లకు చెల్లించవలసిన బాకీ రూ॥ 16.06 కోట్లు

11) డిస్కం సెంట్రల్ పవర్ ప్లాంట్లకు చెల్లించవలసిన బాకీ ఎంత?

జ) డిస్కం సెంట్రల్ పవర్ ప్లాంట్లకు చెల్లించవలసిన బాకీ రూ॥ 697.35 కోట్లు

12) డిస్కం పవర్ జనరేషన్ ప్లాంట్లకు చెల్లించవలసిన మొత్తం బాకీ ఎంత?

జ) డిస్కం పవర్ జనరేషన్ ప్లాంట్లకు చెల్లించవలసిన మొత్తం బాకీ రూ॥ 4456.65 కోట్లు

13) డిస్కంపై వున్న అప్పులభారమెంత?

జ) డిస్కం పరిధిలో 30-11-2023 వరకు రూ॥ 33919 కోట్లు అప్పుల భారమున్నది.

14) డిస్కం ఎంత నష్టాలలో వున్నది?

జ) డిస్కం 31-03-2023 వరకు రూ॥ 12581.01 కోట్లు నష్టాలలో వున్నది.

15) డిస్కం సంవత్సరానికి చెల్లిస్తున్న వడ్డీల భారమెంత?

జ) డిస్కం పరిధిలో ఆ॥సం॥ 2022-23 వరకు రూ॥ 1916.32 కోట్లు వడ్డీల భారమున్నది. అందులో రూ॥ 360.61 కోట్లు ప్రభుత్వము తిరిగి చెల్లించినది.

16) ప్రభుత్వకార్యాలయాల నుండి 2022-23 వరకు డిస్కంకు రావలసిన బాకీ ఎంత? 4/2023 నుండి 11/2023కు రావలసిన బాకీ ఎంత?

జ) రాష్ట్ర ప్రభుత్వకార్యాలయాల నుండి 31-03-2023 వరకు డిస్కంకు రావలసిన బాకీ రూ॥ 5074.96 కోట్లు మరియు 30-11-2023 వరకు డిస్కంకు రావలసిన బాకీ రూ॥ 6011.88 కోట్లు. 4/2023 నుండి 11/2023 వరకు రావలసిన వున్న బాకీ రూ॥ 936.92 కోట్లు.

కేంద్ర ప్రభుత్వకార్యాలయాల నుండి 31-03-2023 వరకు డిస్కంకు రావలసిన బాకీ రూ॥ 6.31 కోట్లు మరియు 30-11-2023 వరకు డిస్కంకు రావలసిన బాకీ రూ॥ 16.90 కోట్లు. 4/2023 నుండి 11/2023 వరకు రావలసిన వున్న బాకీ రూ॥ 10.59 కోట్లు.

17) లోకల్ బాడీల నుండి (పంచాయితీలు, నగరాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు) 2022-23 వరకు రావలసిన బాకీ ఎంత? 4/2023 నుండి 11/2023కు ఎంత?

జ) 31-03-2023 నాటికి లోకల్ బాడీలు, పంచాయితీలు, నగరాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల నుండి బకాయిలు రూ॥ 2874.62 కోట్లుగా ఉన్నవి. 30-11-2023 నాటికి రూ॥ 3475.16 కోట్లుగా ఉన్నది. 4/2023 నుండి 11/2023 వరకు రావలసిన వున్న బాకీ రూ॥ 600.56 కోట్లు.

18) భాధ్యతాయుతమైన గౌ॥ ఎపిఇఆర్‌సి ప్రభుత్వ కార్యాలయాల నుండి లోకల్ బాడీల నుండి రావలసిన బాకీల గురించి ప్రభుత్వంలో చలనం కలిగించుటకు ఏదైనా ప్రయత్నం చేసినారా? ఆ జాబును మాకు పంపగలరు.

జ) గౌరవ కమీషన్ వారు ప్రభుత్వకార్యాలయాలు, లోకల్‌బాడీల నుంచి రావలసిన బకాయిల గురించి ప్రభుత్వమునకు లేఖ వ్రాయడం జరిగినది.

19) ఇతరుల నుండి (పబ్లిక్) డిస్కంనకు 2022-23 మరియు 4/2023, 12/23 వరకు రావలసిన బాకీలు ఎంత?

జ) 31-03-2023 నాటికి పబ్లిక్ నుండి రావలసిన బకాయిలు రూ॥ 2066.59 కోట్లుగా ఉన్నవి. 30-11-2023 నాటికి రూ॥ 2539.84 కోట్లుగా ఉన్నది. 4/2023 నుండి 11/2023 వరకు రావలసిన వున్న బాకీ రూ॥ 473.25 కోట్లు.

20) ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంల వరకు పగలు వుండే పీక్‌లోడ్ ఎంత?

జ) ఆ॥సం॥ 2022-23నకు పగటి పీక్‌లోడ్ 5555 ఎమ్.డబ్ల్యు, 2023-24 (31-12-2023 వరకు) గల పగటి పీక్‌లోడ్ 5963 ఎమ్.డబ్ల్యుగా వున్నది.

21 ఎ) సాయంత్రం 6 గంటల తర్వాత రాత్రి 10 గంటల వరకు వుండే పీక్ లోడ్ ఎంత?

జ) ఆ॥సం॥ 2022-23నకు సాయంత్రం 6 గంటల తర్వాత రాత్రి 10 గంటల వరకు వుండే పీక్ లోడ్ 4090 ఎమ్.డబ్ల్యు, 2023-24 (31-12-2023 వరకు) 3983 ఎమ్.డబ్ల్యుగా వున్నది.

21 బి) డిస్కంలో వున్న విండ్ పవర్ ఎన్ని మెగావాట్లు? 2022-23లో విండ్ పవర్ ప్లాంట్ల నుండి ఎన్ని మిలియన్ యూనిట్లు డిస్కం పొందినది? సంవత్సరంలో ఎన్ని నెల్లు / రోజులు విండ్ పవర్ లభించినది?

జ) డిస్కంలో వున్న విండ్ పవర్ (2022-23లో) 3693.55 ఎమ్.డబ్ల్యుగా వున్నది. 2022-23లో విండ్ పవర్ ప్లాంట్ల నుండి 5951.79 ఎమ్.యు.లు డిస్కం పొందినవి. విండ్ పవర్ మొత్తం సంవత్సరములో లభ్యమవుతుంది. అది సీజన్ మరియు టైమ్ బ్లాకులను బట్టి మారుతుంది. ఒకే రోజులో కొన్ని టైమ్ బ్లాక్‌లలో ఎక్కువ, కొన్నిటిలో సున్న లేక అతి తక్కువ ఉత్పాదన వుంటుంది. గరిష్ట విండ్ పవర్ మే నుంచి సెప్టెంబరు నెలలో వుంటుంది.

22) డిస్కంలో వున్న సోలార్ పవర్ ఎన్ని మెగావాట్లు? 2022-23లో సోలార్ పవర్ ప్లాంట్ల నుండి ఎన్ని మిలియన్ యూనిట్లు డిస్కం పొందినది? సంవత్సరంలో ఎన్ని రోజులు సోలార్ పవర్ లభించినది?

జ) 2022-23నకు డిస్కం పరిధిలో వున్న సోలార్ పవర్ 3755.26 ఎమ్.డబ్ల్యుగా వున్నది. సోలార్ పవర్ ప్లాంటు నుండి డిస్కం 5124.05 ఎమ్.యు.లు పొందినది. దాదాపుగా సంవత్సరములో 300 రోజులు సోలార్ పవర్ లభించుచున్నది.

23 ఎ) వ్యవసాయ ఫీడర్లను వేరుచేయు ప్రయత్నాలు ఎంతవరకు ఫలించాయి? ఫీడర్లు పూర్తిగా వేరు చేయుటకు పట్టెడికాలమెంత?

జ) కేంద్రప్రభుత్వ సహకారముతో ఆర్.డి.ఎస్.ఎస్. పథకము క్రింద వ్యవసాయ ఫీడర్లను వేరుచేయు ప్రయత్నాలు జరుగుచున్నవి. డిసెంబరు 2025 లోపల ఫీడర్లు పూర్తిగా వేరుచేయబడవచ్చును.

23 బి) ప్రభుత్వ ఉద్యోగులకు, పించనుదార్లకు పేమెంటు నెలలో 15 రోజులదాకా పట్టుచున్నది. మరి డిస్కంవారు జీతాలు టంచనుగా నెలలో మొదటి తారీఖున ఉద్యోగులకు ఇస్తున్నారా?

జ) డిస్కం ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఉద్యోగులకు జీతములు సెప్టెంబరు 23 మరియు జనవరి 24 మినహా మిగిలిన నెలలలో నెల మొదటివారములోనే జీతములు చెల్లించుచున్నాము.

24) గృహాలలో వున్న లోడ్ (కెవిఎ) అన్ని అప్లయెన్సులను కలిపి వేస్తున్నారు? అన్ని అప్లయన్స్ 24 గంటలు వుపయోగంచబడవు. లోడ్‌ను 60/70 శాతం తగ్గించుట న్యాయము, ధర్మము. అట్టి మంచి పనికి డిస్కం పూనుకుంటుందా?

జ) గౌరవ కమీషన్ వారి సాధారణ నియమ నిబంధనలు ప్రకారము అనుసంధానలోడు ఒప్పంద లోడుకన్నా ఎక్కువ ఉన్నపుడు అదనపు లోడునకు చార్జీలు చెల్లించవలసి ఉండును.

25) ఎఆర్ఆర్‌లలో రాష్ట్రంలో 10వేల మిలియన్ యూనిట్లు సర్‌ప్లస్ వున్నదని చూపించుతూ 10వేల యూనిట్లు మార్కెట్టులో డిస్కంలు కొంటున్న వినియోగదారులపై భారం వేయుచున్నది. ఇది అన్యాయం కాదా?

జ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఎక్కువ పునరుత్పాదక మూలములు ఉండటం వలన ఆ విద్యుదుత్పత్తి రోజువారీగా, సీజన్లవారీగా మరియు ఒకే రోజులో టైమ్ బ్లాకుల వారీగా ఎక్కువ వ్యత్యాసము ఉండును. అందువలన ఎ.ఆర్.ఆర్.లో అంచనా వేసిన మిగులు విద్యుత్ సంభావ్యత మాత్రమే కాని వాస్తవ మిగులు అనునది రియల్ టైమ్‌లో గ్రిడ్ డిమాండ్ మరియు సరఫరా పరిస్థితులపై ఆధారపడుతుంది.

రియల్ టైమ్‌లో అంచనా వేసిన గ్రిడ్ డిమాండ్ వాతావరణ పరిస్థితుల వలన మారుతుంది మరియు అంచనా వేసిన విద్యుదుత్పత్తి తాప విద్యుదుత్పత్తి యూనిట్‌ల అలభ్యత మరియు పునరుత్పాదక విద్యుత్‌లోని వ్యత్యాసము వలన మారుతుంది. రియల్ టైమ్‌లో లోడు-ఉత్పత్తి సమతుల్యత కోసం గ్రిడ్ నుండి ఎక్కువ / తక్కువ విద్యుత్‌ను తీసుకోవడం జరుగుతుంది. గ్రిడ్ డిమాండు కన్నా ప్రకటిత లభ్యత తక్కువగా ఉన్నపుడు ఒప్పంద మూలములన్నింటి నుంచి ప్రకటిత లభ్యత అయిపోయిన తరువాత వినియోగదారులకు 24 X 7 నిరంతర విద్యుత్‌ను అందించుట కొరకు గౌరవ కమీషన్ వారు జారీచేసిన రెగ్యులేషన్ సంఖ్య 1/2022 ప్రకారము ఎపి డిస్కంలు స్వల్పకాలిక విద్యుత్ కొనుగోలు చేయుచున్నవి. స్వల్పకాలిక కొనుగోళ్ళ ఆసమయంలో ఉన్న పోటీ రేట్లను అనసరించి చేయడం జరుగుచున్నది.

26) హైదరాబాద్‌లో ఎపిఇఆర్‌సి పబ్లిక్ హియరింగ్‌లు జరుగుచున్నాయి. డిస్కంలు అబ్జక్టర్స్‌కు జవాబులు హియరింగ్ జరిగే రోజునే ఇస్తున్నందు వలన ఎపిఇఆర్‌సి అదే రోజునే హియరింగ్ జరగాలని అదేసించుచున్నది. అబ్జక్టర్స్‌కి డిస్కంల జవాబులు చదివే అవకాశము కలుగుట లేదు. ఎపిఇఆర్‌సి అనసరించు పద్ధతి సమంజసము కాదు. ఇక మీదట డిస్కం హియరింగ్‌కు వారం రోజుల ముందే అబ్జక్టర్స్‌కు సమాచారం అందజేస్తుందా?

జ) ఎ.ఆర్.ఆర్. హియరింగునకు ముందే అభ్యంతరదారులకు సమాచారం అందించుచున్నాము.

27) ప్రభుత్వం ఎపిఇఆర్‌సి ఆఫీసు ఆంధ్రప్రదేశ్‌కు రావాలని జి.ఒ. ఇచ్చినారట అక్టోబరు 2023తర్వాత ఆఫీసు తరలింపు వుండవచ్చని సమాచారం. ఈ విషయంలో డిస్కం వద్ద వున్న సమాచారమేమిటి?

జ) ఇది గౌరవ కమీషన్ పరిధిలోని అంశము.

28) ఎఆర్ఆర్ పబ్లిక్ హియరింగ్, ఎపిట్రాన్స్‌కో వున్న విజయవాడ నుండి జరుగవలసి వుంది. ఎపిఇఆర్‌సి విశాఖపట్టణాన్ని ఎంచుకుంటున్నది. కారణం సముద్రపు గాలని సమాచారము. మీ అభిప్రాయాన్ని తెలుపగలరు?

జ) ఇది గౌరవ కమీషన్ పరిధిలోని అంశము.

29) ఆంధ్రప్రదేశ్‌లో గ్రేటర్ రాయలసీమలో, 20,000 మెగావాట్లపైగా సోలార్ పవర్ లభించే అవకాశాలున్నా రాజస్తాన్ నుండి 1700 కి.మీ, 17000 మి.యూ, 7000 మెగావాట్ల విద్యుత్‌ను కొనుటకు ప్రభుత్వము ఎంచుకొనుటకు. అందుకు ఎపిఇఆర్‌సి తల వూపుటలో వున్న మర్మమేమిటో తెలుపగలరా? మన రాష్ట్రంలో యూనిట్ 2 రూపాయలకే సోలార్ పవర్ లభించే అవకాశమున్నా యూనిట్‌కి రూ॥ 2.50 (దాదాపు) చొప్పున ఆదానీల వద్ద నుండి కొనుటలో విశేషమేమిటో విశదీకరించగలరు?

జ) రైతులకు ఉచిత విద్యుత్‌ను అందించుటకు మరియు విద్యుత్ కొనుగోలు ఖర్చు తగ్గింపు తద్వారా ప్రభుత్వంపై సబ్సిడీ భారము తగ్గించుటకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ఎపి డిస్కంలు సెకీతో 7000 మె.వా. మూడు దశలలో (అక్టోబర్ 2024-3000 మె.వా., అక్టోబర్ 2025-3000 మె.వా., అక్టోబర్ 2026-1000 మె.వా.) కొనుగోలు చేయుటకు ఒప్పందము కుదుర్చుకొన్నవి. ఈ విద్యుత్ కొనుగోలు ఖర్చును ప్రభుత్వ గ్యారెంటీ సెక్యూరిటీ యంత్రాంగము ద్వారా భరించును. దీని వలన డిస్కంపై కాని, వినియోగదారులపై కాని భారముండదు.

2. తదనుగుణంగా అక్టోబరు 2024 నుంచి 3000 మె.వా.ల లభ్యతను ఎ.ఆర్.ఆర్.లో పరిగణలోనికి తీసుకోవడం జరిగినది.

3. ఎమ్.ఒ.పి. వారి ఉత్తర్వు సంఖ్య 23/12/20216 ఆర్&ఆర్‌తో కలిపి సవరణ తేది 30-11-2021 ప్రకారం ఇంజక్షన్ మరియు కొనుగోలు చేసే సంస్థ యొక్క తీసుకొనే సబ్‌స్టేషన్ల డెలివరి పాయింట్ల మధ్య ఐఎస్‌టిఎస్ చార్జీలు లేవు.

4. రైతులకు 9 గంటల పగటి పూట విద్యుత్‌ను అందించుటకై 7000 మె.వా. విద్యుత్‌ను రూ॥ 2.49 / యూనిట్‌తో ఎపిఆర్‌ఎపిఎల్ అను నోడల్ ఎజన్సీ ద్వారా కొనుగోలు చేయడం జరుగుచున్నది.

5. గుజరాత్ మరియు రాజస్థాన్‌లలో వికిరణము ఎక్కువ కాబట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోకన్నా ఎక్కువ ఉత్పాదకతతో సౌరవిద్యుదుత్పత్తిదారులు ఉత్పత్తి చేయవచ్చును. రాజస్థాన్‌లోని సౌర విద్యుదుత్పత్తి పీక్‌లోడ్‌ను కొంతమేర తీర్చవచ్చు.

6. ఎపిజిఇసిఎల్ వేలంలో ఉటంకించిన (తదుపరి హైకోర్టు వారి ఆదేశానుసారం ఆ॥సం॥ 2020-21లో రద్దుపరచబడిన) రూ॥ 2.49/యూనిట్ ధరతో ఈధర సమానము. ఈధర ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర సౌర ప్రాజెక్ట్‌లలో ఉటంకించిన ధరలన్నిటికన్నా ఇది తక్కువ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏసౌర ప్రాజెక్టులోను రూ॥ 2.0 /యూనిట్ ధరను ఉటంకించలేదు.

30) 2013-14లో పర్ కాపిటా పవర్ తెలంగాణాలో 1100 యూనిట్లు, ప్రస్తుతం 2390 యూనిట్లు, ఆంధ్రప్రదేశ్‌లో 2014-15లో పర్ కాపిటా పవర్ ఎంత? 2018-19లో ఎంత? 2022-23 లో ఎంత?

జ)

| ఆర్థిక సంవత్సరము | పర్ కాపిట పవర్ (యూనిట్లు) |
|---|---|
| 2014-15 | 884 (8 జిల్లాలు) |
| 2018-19 | 1127 (8 జిల్లాలు) |
| 2022-23 | 1356 (5 జిల్లాలు) |

లీ చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.

దీని నకలు క్రిందివారికి పంపడమైనది :

1. ది సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (APERC), 11-4-660, 4 వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాదు